


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :58 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 01 సోమవారం డిసెంబర్2025



# విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకం

-భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల: 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

-మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు

-అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని

-డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు

లభారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.

2

## రష్యా ఆయిల్ ట్యాంకర్‌పై దాడి మా పనే: -ఉక్రెయిన్ ప్రకటన

-నల్ల సముద్రంలో రష్యా ఆయిల్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి
-దాడికి బాధ్యత తమదేనని ప్రకటించిన ఉక్రెయిన్
-రష్యా 'షాడో ఫ్లీట్'ను లక్ష్యంగా చేసుకున్న ఉక్రెయిన్ దళాలు
-'సీ బేబీ' అనే ఆధునిక డ్రోన్లతో దాడి చేసినట్లు వెల్లడి
-రష్యా చమురు రవాణాకు భారీ దెబ్బ!



2

నల్ల సముద్రంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. రష్యాకు చెందిన 'విరాట్' అనే ఆయిల్ ట్యాంకర్‌పై శనివారం మానవ రహిత సముద్ర వాహనం (అన్‌మ్యాన్డ్ సీ వెహికల్) దాడి చేసింది. శుక్రవారం రాత్రి కూడా ఇదే ట్యాంకర్‌పై దాడి జరగ్గా, ఇది రెండో ఘటన.

## ప్రజల్లోనే ఉండండి, ప్రభుత్వ మంచిని వివరించండి:

### టీడీపీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

-టీడీపీ శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్
-ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు
-దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టీకరణ
-గత పాలకుల విధ్వంసం, నిధుల మళ్లింపుపై విస్తృత చర్చ జరగాలన్న సీఎం
-పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులతో సముచిత గౌరవం ఇస్తామని హామీ



2

## ఏపీ హక్కుల కోసం పార్లమెంటులో పోరాడాలి

- వైసీపీ ఎంపీలకు జగన్ పిలుపు



2

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ:

### రేవంత్ సర్కారుపై హరీశ్ ఫైర్

-కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలంటూ హరీశ్ రావు విమర్శ
-గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అంటూ ఎద్దేవా
-స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను నిలదీయాలని పిలుపు



మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని, వారి మధ్య 'గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ' నడుస్తోందని ఆయన ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను, హక్కులను కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు బాకీ పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను 'మా బాకీ పైసలు ఎప్పుడు ఇస్తారు?' అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ...

### 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

-ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో 37 మంది మావోయిస్టులు లొంగుబాటు
వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు
ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానంతోనే మార్పు



2

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...

### 11 మంది దుర్మరణం

-శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
-కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య
-వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం




2

# అభివృద్ధి బాధ్యత నాది నన్ను ఆశీర్వదించండి

## -మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నా
## - సర్పంచ్ అభ్యర్థి చింతల విద్యాధర్

అక్షర విజేత గజ్వేల్ :




ఆదరించండి గ్రామ సేవకుడిగా మీ కుటుంబం లో మీ బిడ్డగా అందరికి అండగా ఉంటూ పనిచేస్తానని గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చింతల విద్యాధర్ అన్నారు.ఆదివారం వట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలే నాకు శ్రీరామ రక్ష అని చెప్పారు.నా గ్రామ ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజల కష్టాలను తీరుస్తానని ఆపదలో కూడా అండగా ఉంటానని పేర్కొన్నారు.గ్రామ ప్రజల్లో నేను మీలో ఒక్కడిగా ఉండి బాధ్యతగా పనిచేసి పెడతానని ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజలు యువకులు ఆలోచన చేయాలి పోరాడే చేతికి కత్తి ఇవ్వాలి మాట్లాడే చేతికి మైక్ ఇవ్వాలి.అలాగే ఊరిని ఉద్ధరించే వాడికే ఓటు వేయాలి అంతే గాని ఖద్దరు బట్టలు వేసి ఉద్దేర మాటలు చెప్పేటొన్నీ కాదు కాలిన కడుపుతో పోటీచేసే టోనీ ఎన్నుకుంటేనే మన ఊరు మన వట్టిపల్లి అభివృద్ధి అవుతుందనీ యువకులకు,ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న నాని అన్నారు.గ్రామ ప్రజలు అందరూ ఒకసారి ఆలోచించండి. మీరందరూ ఉన్నారనే ధైర్యంతోనే మీ ముందుకు వస్తున్న మీ దీవెనలు మీ ఆశీస్సులు నా పై ఉండాలని మీ బిడ్డగా కోరుకుంటున్నాను.నాకు అధికారం ఉన్నా లేకపోయినా నీకోసమే ఇన్ని రోజులు పని చేశానని ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నిండు మనసుతో ఆదరించి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్న

# మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా సితారే క్షవీణ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా మీ సేవా ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సితారే క్షవీణ్ ( రాజు) ఎన్నికయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఆదివారం నిజామాబాద్ జిల్లా మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మీసేవ అపరేటర్స్ అసోసియేషన్ ఆపరేటర్ ఎన్నికలు నిజామాబాద్ లో నిర్వహించడం జరిగిందని ఎన్నికల అధికారులు ప్రముఖ న్యాయవాది శ్యామ్ కుమార్, రిటైర్డ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ కాలేవార్ రవి తెలిపారు. ఈ నెల 26న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ లను స్వీకరించినట్లు తెలిపారు. నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల కోసం 30న ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 240 కి పైగా మీసేవ నిర్వాహకుల్లో 151 మంది ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎలక్షన్ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఇందులో 151 ఓట్లలో సితారే క్షవీన్ (రాజు )కు 129 ఓట్లు దక్కించుకోగా అతని ప్రత్యర్థి గోపి కి 21 ఓట్లు రాగా, ఒక ఓటు చెల్లలేదని తెలిపారు. జిల్లా మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షునిగా సితారే క్షవిణ్ ( రాజు) ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల కమిటీ నిర్వాహకులు గూడూరి శేఖర్, మహమ్మద్ అస్లాం,మహమ్మద్ షాహిద్,కుందేన్ ప్రభుదాస్,టి శివప్రసాద్ లు పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన క్షవిన్ (రాజు)ను గజమాలతో సత్కరించి బాణాసంచాలు పేల్చి మీసేవ కమిటీ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు.





# ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పై కవిత చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## -బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన అనుచరులు ఇష్టానుసారంగా చేసిన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నాయకుడు ప్రశాంత్ రెడ్డి పై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడానికి వారు దుయ్యబట్టారు. ప్రశాంత్ రెడ్డి అవినీతిపై కవితకు ఇప్పుడు గుర్తొచ్చిందా అని వారు ప్రశ్నించారు. బంగారం దుకాణాలకు పోయి నగలు తీసికొని డబ్బులు ఇవ్వకుండా పోతారని, చీరెల దుకాణాలకు పోయి పట్టుచీరలు పట్టుకపోతారని ప్రచారంలో ఉందని దాన్ని కె టాక్స్ అని లోకమంతా కోడై కూసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పార్టీలో ఉన్న సమయంలో కవిత ఇసుక డంపింగ్ యార్డుల్లో ,కల్లు డిపోల్లో, వాటా తీసుకోలేదా అని ఎద్దేవా చేశారు. మీరు ఎంత ఫేమస్ అయ్యారు అంటే లిక్కర్ రాణి అని గూగుల్ లో సెర్చ్ చెస్తే మీ ఫోటోనే వస్తుంది అని జనాలు అంటున్నారన్నారు. నిజామాబాద్ నుంచి ఢిల్లీ వరకు లిక్కర్ రాణిగా పేరందిన ఆమె రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేతలకు తలోగ్గి టితలోగ్గి బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఇష్టం వచ్చిన విధంగా వ్యాఖ్యలు చేయడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు మండిపడ్డారు. ఇకపై తమ నేతలపై తెలంగాణ జాగృతి నేతలు కల్వకుంట్ల కవిత ఇష్టం వచ్చిన విధంగా వ్యాఖ్యలు చేస్తే సరైన బుద్ధి చెప్పి తీరుతామని వారు ఘాటుగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బొబ్బిలి రామకృష్ణ ను సన్మానించిన టీఎమ్మార్పీఎస్ నాయకులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులుగా నియమితులైన బొబ్బిలి రామకృష్ణ ను ఆదివారం టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ మాదిగ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బండారుపల్లి మల్లేశ్ మాదిగ, నాయకులు సున్నాల శివ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప భక్తుల దీక్షా, భక్తి చాలా గొప్పవి.

## -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి.
## -వైభవంగా అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, బాచారం గ్రామంలో గండిపల్లి వెంకటేష్, ఐలాగోని రాము (గురుస్వామి) ఆహ్వానం మేరకు ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ మహోత్సవంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి పాల్గని అయ్యప్ప స్వామికి ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప భక్తుల దీక్షా శ్రద్ధ, ఆచారాలు భక్తి చాలా గొప్పవి అని ప్రశంసించారు. శాంతి, నియమం, సేవను పోషించే అయ్యప్ప దీక్ష సమాజానికి మంచి సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. హరిహర పుత్రుడి కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములతో పాటు, తోటకూరి మల్లేష్ గురుస్వామి, బోడిగే రమేష్ గురుస్వామి, గండిపల్లి సత్యనారాయణ గురుస్వామి, గండిపల్లి వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, సూర్వి శంకర్ గౌడ్, గాదె శేఖర్ ముదిరాజ్, మొగుళ్ళ రాంరెడ్డి, భక్తులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

## -మేడిపల్లి నక్కర్త 1999- 2000 ఎస్సిసి బ్యాచ్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



మేడిపల్లి నక్కర్త జడ్పీహెచ్ఎస్ 1999- 2000 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం యాచారం మండలము మేడిపల్లి నక్కర్త 1999- 2000 ఎస్సిసి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు విద్యార్థినిలు హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపములో ట్రీ టాప్ రిసార్ట్ లో పదవ తరగతి పూర్తిచేసుకుని 25 సంవత్సరాలు పూర్తియిచేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాలు) కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యను బోధించిన గురువులను సత్కరించుకుని, మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని వారి వారి తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. వినోదాత్మకమైన ఆట పాటలతో ఆనదంగా గడిపారు. తమ మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చిన తామందరం అండగా ఉంటామని ఈ స్నేహ బంధము ఎల్లప్పుడూ ఇలాగే కలిసిమెలసి ఉండి ఇలాగె కొనసాగాలని ముందు ముందు ఇలాంటి గెట్ టు గెథెర్ కార్యక్రమాలు మరిన్ని జరుపుకోవాలని వారి ఆకాంక్షను తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మేడిపల్లి నక్కర్త జడ్పీహెచ్ఎస్ 1999- 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యకల కనకయ్య ముదిరాజ్

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన పిట్ల బిక్షపతి వయస్సు 75స, గత వా రంరోజుల క్రితం అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కూక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్ ఆదివారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ అక్కరం సత్యనారాయణ మేకల డేవిడ్ చెక్కల మల్లేష్ పిట్ల కరుణాకర్ కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## -సేవా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్

అక్షర విజేత గజ్వేల్ :



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి మందు డబ్బుకు ఆశపడి ఓటును అమ్ముకోవద్దు అని సేవా ఫౌండేషన్ చైర్మన్ సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో తండా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటును అమ్ముకొని ప్రజాసామ్యాన్ని అభాసుపాలు చేయొద్దని కోరారు. ఓటు హక్కును స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ప్రజలు మందు డబ్బుకు ఆశపడి ఓటును అమ్ముకోవద్దని సూచించారు, ప్రభుత్వం నోటా సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచింద ని, పోటీదారులెవరూ నచ్చకుంటే నోటాను వినియోగించుకోవాలని సూచించారు.ఓట్ నాట్ ఫర్ సెల్ అని అన్నారు.యువత బీరు బిర్యాని అని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని,గ్రామం ఎవరితో అభివృద్ధి చెందుతుందో విజ్ఞతతో చూసి వారికి ఓటు వేసుకోవాలని సూచించారు.

# నకిలీ బంగారం కేసులో నలుగురి అరెస్ట్

## -ఏసీపీ రాజావెంకట్ రెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ఐదోటౌన్ పరిధిలో నకిలీ బంగారం పేరుతో మోసం చేసి చోరీ చేసిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తెలిపారు. నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వివరాలను వెల్లడించారు. ఐదో టౌన్ పరిధిలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన మోరా అనిత ఈనెల 29న తన ఇంట్లో ఎవరో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి బంగారం అమ్మే నెపం తో వచ్చి ఐదు లక్షల డబ్బు ను దొంగిలించారు అని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిజామాబాదు డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ ఎల్.రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు టీం లుగా ఏర్పడి నార్త్ రూరల్ సిఐ బి.శ్రీనివాస్, ఐదో టౌన్ ఎస్ఐ ఎం. గంగాధర్ , సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించారు. దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన తురుక శివయ్య, తన్నీరు అంజమ్మ, తన్నీరు అంకమ్మ, తన్నీరు గంగారాజు ముఠాగా ఏర్పడ్డారు. నకిలీ బంగారాన్ని తీసుకుని వచ్చి నగరంలోని శివాజీ నగర్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నారు. నకిలీ బంగారం అమ్మే క్రమంలో సీతారాం నగర్ కు చెందిన మోరా అనిత ను పాల కేంద్రం వద్ద పాలు కొనేనెపంతో పలుమార్లు సంప్రదించారు. తమ వద్ద 350గ్రాముల బంగారం బిస్కెట్ ఉందని, అది బయట అమ్మితే రూ.30లక్షల వరకు వస్తుందని నమ్మించారు. కానీ మీకు రూ.10లక్షలకే ఇస్తామని అన్నారు. దానికి అనిత సమ్మతించి తమ వద్ద రూ.5లక్షలు మాత్రమే ఉన్నాయని తెలిపింది. అందుకు సరేనని అంగీకరించి రూ.5లక్షలు తీసుకుని నకిలీ బంగారం బిస్కెట్ ఇచ్చి అక్కడి నుంచి జారుకున్నారు. తర్వాత ఫిర్యాదుకి అనుమానం వచ్చి బంగారాన్ని పరీక్షించుకోగా అది నకిలీ అని తేలడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అన్ని కోణాలలో విచారించగా నిందితులు డిచ్ పల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉన్నారనే పక్కా సమాచారంతో వెళ్లి తనిఖీ చేయగా అక్కడ పోలీసు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద




నుంచి రూ.5లక్షల నగదు, 960గ్రాముల నకిలీ బంగారం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకట్ రెడ్డి అభినంది%శీ%చారు.



# అబద్ధాలు దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ ప్రభుత్వం..

## సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ యస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి.. -మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు..

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

అబద్ధపు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.. ఆదివారం సాయంత్రం పెద్ద శంకరంపేటలో పెద్ద శంకరంపేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మాజీ ఉపసర్పంచ్ దశరథ్.. గొట్టిముక్కుల గ్రామం మాజీ సర్పంచ్ ఉదయశ్రీ సూర్యప్రకాష్.. గంగారం.. మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి పెద్ద శంకరంపేట నుండి దాదాపు 200 మంది కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు మాయమాటలు చెప్పి ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పి హామీల నెరవేర్చలేదని పేర్కొన్నారు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని విమర్శించారు.. రైతులను మహిళలను యువతను అన్ని వర్గాల వారిని



కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని పేర్కొన్నారు.. మహిళలకు మహాలక్ష్మి పేరుతో 2500 రూపాయలు ఇస్తామని... రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు అభివృద్ధి ఫలాలు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందన్నారు.. గత కెసిఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మహిళలకు యువకులకు అన్ని వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాయమాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తుందని వివరించారు.. రైతులకు యాసంగి బోనస్ ఇవ్వలేదని. రైతు బంధు కూడా వేయలేదని.. రైతులందరికీ రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించడం లేదని ఈ విధంగా



రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని వివరించారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాలలో వి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఓటు అనే వజ్రాయుధంతో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. జంగం రేణుక. ఆవుసుల భవాని.. జంగం రాఘవులు..మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుభాష్. సురేష్ గౌడ్ వెంకటరెడ్డి.. అడివయ్య.. కోణం అంజయ్య.. సూర్య ప్రకాష్ గంగారం.. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# కాంగ్రెస్ లో బిఆర్ఎస్ బిజెపి నేతల భారీగా చేరిక

## -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ రూరల్ మండలం ఎల్లమ్మ కుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బిజెపి కీలక నాయకులు సహా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిలో చేరారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతురన్నారు. ఎస్టిలకు అన్ని సౌకర్యాలు,రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత రేషన్ కార్డు,ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు,మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే,రాబోయే ఎల్లమ్మ కుంట సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ యాదగిరి నేతృత్వంలో మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్,నందియా, బలిగం లక్ష్మణ్, లింగం, శ్రీను, మోహన్ రెడ్డి, వసంతరావు తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోహన్, డాన్ శీను, రవీందర్ దేవిదాస్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.?



# గ్రామ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం సంతోషకరమైన విషయం.

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఎలిమినేడు ప్రీమియర్ లీగ్ సీజన్ 8 బహుమతి పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుమారుడు కీ.శే మంచిరెడ్డి విక్రమ్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఎలిమినేడు ప్రీమియర్ లీగ్ (ఈపిఎల్) సీజన్ 8 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేయడానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) క్రీడాకారులను అభినందిస్తూ గ్రామ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి ఇటువంటి టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ విద్యార్ధి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మాజీ ఉప సర్పంచ్ మేడ్చల్ రాంరెడ్డి, నాయకులు రామ్ రెడ్డి, బుట్టి నరసింహ, బుట్టి మహేష్ చంటి, గడ్డం శేఖర్ గౌడ్, దొండ శివా రెడ్డి, ఆర్గనైజర్లు సతీష్, స్వామి, గిరి, జీ. శివ, వెంకటేష్, చారి, గ్రామ క్రీడాకారులు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# సభలు సమావేశాలు ర్యాలీలు తీయాలి అనుకుంటే పోలీసు వారి అనుమతి తప్పనిసరి

## -మార్కూక్ ఎస్సై దామోదర్



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల ప్రజా ప్రతినిధులకు ప్రజలు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎవరు కూడా పర్మిషన్ లేకుండా సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదని చట్టరీత్యా నేరం అని ఎస్సై దామోదర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ ఒకవేళ సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలి అనుకుంటే ముందస్తుగా పర్మిషన్ తీసుకొని నిర్వహించుకోవాలి లేనియెడల వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొవడం జరుగుతుంది. గ్రామాలలో ఎవరు కూడా ఇల్లీగల్ గా మద్యం అమ్మకాలు జరపకూడదు ఎవరైనా ఇల్లీగల్గా మద్యం అమ్మితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది అని ఎస్సై దామోదర్ తెలిపారు.

# ఎన్నికల క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో








అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం లోని మల్యాల,ముత్యంపేట, రాంపూర్,రామన్నపేట,తక్కలపల్లి,తాటిపల్లి 6 గ్రామ పంచాయతీ ఎన్నికల క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను ఆదివారం జిల్లా పరిషత్ సీఈవో బి గౌతమ్ రెడ్డి సందర్శించి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారని ఎంపీడీవో స్వాతి తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాలలో 19 సర్పంచ్ అభ్యర్థి కొరకు 48 వార్డు సభ్యుల కొరకు నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.

# భగవన్నామ స్మరణే శాశ్వతం

## మంగోల్ హనుమాన్ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం నిర్మించి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నాడు గణపతి పూజ, ఉమామహేశ్వరుల పూజ, రుద్రాభిషేకం హెూమం అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పాల్గొన్నారు. వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు ఆలయ ప్రధానర్చకులు పవన్ కుమార్ శర్మ. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మాంగోల్ గ్రామస్తులు హనుమాన్ దేవాలయంలో భజన కార్యక్రమం నిర్వహిస్తుండడం తద్వారా ప్రతి భక్తుడు కూడా ఆధ్యాత్మిక వైపు నడవడానికి భజన, భగవన్నామ స్మరణ ఎంతో అవసరం అన్నారు. భగవన్నామ. స్మరణమే శాశ్వతం అన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో బాధిత కుటుంబాలకు తక్షణ సాయం

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం ముత్యంపేట గ్రామం దిగువ కొండగట్టు లో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 25 దుకాణాలు పూర్తిగా 5 దుకాణాల్లో గల సామనులు పాక్షికంగా దగ్ధమైన అయ్యాయిజిల్లా కలెక్టరు ఆదేశాల క్రమము బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి తక్షణ సాయం 5 వేల రూపాయలు మరియు పది కిలోల బియ్యం ఎమ్మార్వో వసంత ఆర్ఐ తిరుపతి అందజేశారు.



# కొండగట్టులో షార్ట్ సర్క్యూట్

# భారీ అగ్నిప్రమాదం

## -భారీగా ఆస్తి నష్టం -కట్టుబట్టలతో రోడ్డుపైనే బాధితులు

అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం ముత్యంపేట గ్రామం దిగువ కొండగట్టు లో అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బొమ్మల దుకాణాలు దగ్ధమైన సంఘటన సుమారుగా 30 బొమ్మల దుకాణాలు దగ్ధమయ్యాయి.సుమారు కోటి రూపాయల ఆస్తి నష్టం వాటిల్లందని బాధితులు వాపోయారు.ఎప్పటిలాగే శనివారం రాత్రి దుకాణాలు మూసివేసి పడుకున్నారు.ప్లాస్టిక్ బొమ్మలు కావడంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి.స్థానికులు పోలీసులకు,అగ్ని మాపక శాఖ అధికారులకు



సమాచారం అందించారు.బాధితులు కళ్ళముందే తమ షాపులు కాలి బూడిదవడంతో కన్నీరు మున్నీరయ్యారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.ఫైర్ ఇంజన్ సమయానికి రాకపోవడంతో అధిక మొత్తం ఆస్తి నష్టం వాటిల్లందని బాధితులు వాపోయారు.షాప్



పైనే జీవన ఆధారం ఉన్నామని షాప్స్ కాలిపోవడంతో తమ జీవనాధారం కోల్పోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఫిర్యాదులు సరే ... పరిష్కరించినవి ఎన్ని?

### -కమిషనరేట్ లోకి ప్రవేశానికి సవాలక్ష ఆంక్షలు

### -ఒకసారి ఫిర్యాదు చేసిన వారికి రెండవసారి నో ఎంట్రీ - పరిష్కారం దొరక్క ప్రజల సతమతం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
పోలీస్ స్టేషన్ లలో న్యాయం జరుగకపోతే పోలీసు బాస్ ను కలిసి నేరుగా ఫిర్యాదు చేసే చోటా న్యాయం అందుతుందా? అన్న సంశయాలు వ్యక్తమౌతున్నాయి. గతంలో కమిషనరేట్ ఏర్పడకముందు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించేవారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కమిషనరేట్ గా రూపాంతరం చెందితే పోలీసు బాసులు తమకు తోచిన విధంగా ప్రజలను నేరుగా కలిసి ఫిర్యాదు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుత పోలీసు కమిషనర్ సాయిచైతన్య విధులలో చేరిన తర్వాత నేరుగా ఫిర్యాదు చేసేందుకు పోలీసు ప్రజావాణిని ఏర్పాటు చేశారు. సాధారణంగా జిల్లా కలెక్టర్లు, తహసీల్దార్లు తమ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ప్రతిసోమవారం నిర్వహించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే పనిని చేస్తున్నారు. కానీ కొత్త కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలీసు ప్రజావాణి నిర్వహించడంతో ప్రజల నుంచి భారీగానే వినతులు, ఫిర్యాదులు వస్తున్నాయి. గత ఆరు నెలల కాలంలో 352 మంది తమ వినతులు, ఫిర్యాదులు చేశారు. ప్రధానంగా కుటుంబ తగదాలు, భూ సమస్య తగదాలు, భార్య-భర్త ల తగదాలు, ఇంటి నిర్మాణం



తగదాలు, వివిధ ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ చాలా మందికి న్యాయం జరుగలేదన్న వాదనలున్నాయి. మొదటిసారి ఫిర్యాదు చేసిన వారిని స్థానికంగా డివిజనల్ అధికారికి లేదా సంబంధిత సర్కిల్ అధికారి వద్దకు సిఫారసు చేయడంతోనే సరిపెట్టారన్న వాదనలున్నాయి. ఒక్కోసారి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల అవినీతి, అక్రమాలపై తమకు స్థానికంగా న్యాయం జరుగడం లేదని చెప్పినా పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. ప్రజావాణికి ఒక్కసారి ఫిర్యాదు చేసిన వారు మరోసారి కమిషనరేట్ వద్దకు వస్తే వారిని తిరిగి అక్కడికే పంపిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రధానంగా



కమిషనరేట్ లోకి సాధారణ ప్రజలు వెళ్లాలంటే సవాలక్ష నిబంధనలు చేదించుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సిఫారసులు వద్దని నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీసు బాసు చెబుతుండే నిఘా వర్గాలు ఎవరైతే ఫిర్యాదు చేస్తున్నారో వారి వివరాలను నేరుగా పోలీసు అధికారులకు లీక్ చేస్తున్నారన్న ప్రధాన ఆరోపణ ఉంది. పోలీసు బాస్ చేపట్టిన ప్రజావాణి సత్ఫలితాలను ఇవ్వాలంటే ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులపై పరిశీలన చేసి వారికి న్యాయం జరుగకపోతే రెండవసారి తనను కలిసే విధంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడే వారికి పూర్తి న్యాయం జరుగుతుందని, పోలీసు వ్యవస్థపై, అధికారులపై నమ్మకం ఉంటుందన్న చర్చ జరుగుతుంది.

# అందరికీ ఆదర్శనీయులు

# డిఆర్ఓ శ్రీనివాసమూర్తి

### - ఆయన సేవలు కొనసాగించాలి : జిల్లా కలెక్టర్

విజయనగరం:
ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి డిఆర్వో శ్రీనివాసమూర్తి ఆదర్శనీయమని, రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు.డిఆర్వో శ్రీనివాసమూర్తి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన సన్మాన కార్యక్రమం జిల్లా అధికారుల అసోసియేషన్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత సిన్సియర్ ఉద్యోగిగా శ్రీనివాసమూర్తి పేరు పొందారని అన్నారు. ఏ సమస్యనైనా పరిష్కరించగల నేర్పరితనం ఆయన సొంతమని కొనియాడారు. ఆయనకు అనుభవం తో బాటు గొప్ప నాయకత్వ లక్షణాలు ఉన్నాయని అన్నారు. ఆయన చూపిన దారిలో నడిచి, ఆయన లాగే మంచిపేరు సంపాదించాలని ఉద్యోగులను మంత్రి కోరారు.జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాసమూర్తి అంకితభావానికి మారుపేరు అని కొనియాడారు. ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని అన్నారు. అప్పగించిన పనిని అంకితభావంతో పూర్తి చేయడం ఆయన నైజమని అన్నారు. రెవెన్యూ విషయాల్లో కీలక అంశాలను పరిష్కరించగల నేర్పు ఆయన సొంతమని చెప్పారు. రిటైర్ అయినప్పటికీ ఆయన సేవలు ఏదో ఒక శాఖ ద్వారా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.సీనియర్ ఐఏఎస్ అధికారి, శ్రీనివాసమూర్తికి స్ఫూర్తిప్రధాత కృష్ణయ్య మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో సుమారు 34 సంవత్సరాలు పాటు సేవలు అందించి మచ్చలేని వ్యక్తిగా పేరు గడించారని కొనియాడారు. అత్యంత క్లిష్టమైన రెవెన్యూ శాఖలో ఇది అరుదని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ ఎంతో కీలకమైందని, విధులు నిర్వహించేటప్పుడు ఒక్కోసారి విమర్శలు ఎదురైనా, పని పూర్తి అయిన తరువాత ఆత్మసంతృప్తి కూడా లభిస్తుందని చెప్పారు. ప్రాజెక్టులకు భూసేకరణలో శ్రీనివాసమూర్తి ధిట్ట అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని కొనియాడారు.

జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, విధి నిర్వహణ పట్ల ఆయన చూపిన అంకితభావం ఆదర్శనీయమని కొనియాడారు.సన్మాన గ్రహీత, జిల్లా రెవెన్యూ అధికారి సింగాల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తన జీవిత అనుభవాలను వివరించారు. తన ఉన్నతికి కారణమైన వారికి, చక్కని సలహాతో మార్గనిర్దేశం చేసినవారికి, ఉద్యోగ జీవితంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని చెప్పారు.పలువురు సీనియర్ అధికారులు, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, విశ్వేశ్వరయ్య, జల్లేపల్లి వెంకటరావు, డాక్టర్ ధర్మచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, పి.బాలాజీ, వీటి రామారావు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు తాడ్డి గోవింద, సూర్య, పలువురు తహసీల్దార్లు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీనివాసమూర్తి గొప్పదనాన్ని, అతనితో తమ అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి పై ప్రదర్శించిన ఏవీ ఆకట్టుకుంది. ఎంతో అభిమానంతో ప్రత్యేకంగా సింహాచలం దేవస్థానం నుంచి వచ్చిన అర్చక బృందం శ్రీనివాసమూర్తి కి వేదాశీర్వచనం అందించింది. కార్యక్రమంలో శ్రీనివాసమూర్తి సతీమణి శిరీష, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, బంధువులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేటి నుంచి ఎంవి.సుబ్బారావు మెమోరియల్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దివంగత మాజీ జాతీయస్థాయి క్రీడాకారుడు,వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం.వి. సుబ్బారావు స్మారక నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు సోమవారం స్థానిక డీఎస్ ఏ మైదానంలో నిజామాబాద్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షులు అజ్మాత్ ఖాన్ తెలిపారు. ఈ పోటీలు డిసెంబర్ 1 నుంచి 4 వరకు స్థానిక కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలో నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్, విభాగాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్, డీఈఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

అక్షర విజేత:హుస్నాబాద్
ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితురాలికి అందజేసి ప్రయాణికుల ప్రశంసలను పొందిన ఘటన జరిగింది. కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన బూర భాగ్యలక్ష్మి సిద్దిపేట నుండి సముద్రాల గ్రామం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి గమ్యస్థానం చేరుకోగానే హడావుడిగా దిగి వెళ్ళింది. అనంతరం తన



సెల్ ఫోన్ బస్సులో మర్చిపోయానని హుస్నాబాద్ బస్టాండ్ సెక్యూరిటీ కానిస్టేబుల్ ఎల్ వెంకటేష్ కు తెలుపగా సిద్దిపేట్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు హన్మకొండ వైపు వెళ్తున్న బస్సు కండక్టర్ ఎస్ అనురాధ ఈ 801990 ఆన్ డ్యూటీ కండక్టర్ కాల్ చేసి అలర్ట్ చేయగా తిరిగి హన్మకొండ నుండి సిద్దిపేట్ కు వెళ్తున్న దశలో హుస్నాబాద్ బస్టాండ్ లో ఎస్ టి ఐ హుస్నాబాద్ ఆధ్వర్యంలో బాధితురాలు బూర భాగ్యలక్ష్మి కి అప్పగించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది ఎల్ వెంకటేష్ ను పలువురు ప్రయాణికులు ప్రశంసించారు.

# గంటల్లోనే ఉపాధి జాబ్ కార్డు

అక్షర విజేత, - విజయనగరం:
గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కూలీలకు నూతన విధానం వరంగా మారనుంది.నూతన సభ్యుల పేర్ల నమోదు, చిరునామా చేర్పులు, మార్పులకు సైతం ఆదేశాలందాయని ఉపాధిహామీ పథకం సంచాలకులు ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం శ్రామికులకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానం ఎంతగానో దోహదపడనుంది . గంటల్లోనే నూతన జాబ్ కార్డు పొందేందుకు వెసులుబాటు కల్పించింది. గతంలో జాబ్ కార్డు పొందాలంటే అవస్థలు తప్పేవికావు. రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. జాబ్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు సైతం ఇబ్బందులుండేవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈకేవైసీ నిర్ణయాలతో అర్హులైన శ్రామికులకు 48 గంటల్లో ఉచితంగా కొత్త జాబ్ కార్డు అందజేసేందుకు ప్రక్రియ మొదలైంది. గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి దరఖాస్తులు సమర్పిస్తే మండల కార్యాలయం నుంచి మరుసటి రోజుకే జాబ్ కార్డు నకలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు

# సారిపల్లిలో జనసేన పార్టీ ఆత్మీయ కలయిక




నెల్లిమర్ల:
మండలంలోని సారిపల్లి నగర వనంలో ఆదివారం జనసేన పార్టీ జిల్లాస్థాయి ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యకర్తల బాధ్యత అని చెప్పారు.
జనసేన పార్టీ నాయకులు లోకం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉన్న జనసేన సిద్ధాంతాలను పాటిస్తూ, ప్రజలకు సేవ చేసే దిశగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు గుడివాడ జమరాజు, కొవ్వాడ సర్పంచి కోట్ల రఘు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, పతివాడ శ్రీనివాసరావు, యడ్ల గోవిందరావు, నెల్లిమర్ల నగరపంచాయతీ రవ్వానాని, అప్పికొండ రవికుమార్, జనా ప్రసాద్, ఎంఎం నాయుడు, గంటా సత్యనారాయణ, పతివాడ గోవిందా, శంకర్రావు ఎఎంసి వైస్ చైర్మన్ బాసి దుర్గ తదితరులను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# సర్వప్రాణి సేవయే మాధవసేవ

అక్షర విజేత,జహీరాబాద్, నవంబర్ 30,)
మానవ సేవతో పాటు సర్వప్రాణులను సేవించడమే మాధవ సేవ అని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధి శ్రీ గోకులేష్ ప్రభుజీ హితవు పలికారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక మహీంద్రా కాలనీలోని శ్రీవెంకటేశ్వరాలయం లో 183 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ ప్రవచన కార్యక్రమం లో ప్రభుజీ పాల్గొని అనుగ్రహభాషణం చేశారు. పరోపకారం ఇదం శరీరం అని చెబుతూ కేవలం మానవులకు మాత్రమే కాకుండా సర్వ ప్రాణులకు సైతం ఉపకారం చేయడం ద్వారా భగవంతుని కృపాకటాక్షాలు పొందవచ్చని ఉపదేశించారు. శ్రీకృష్ణుడు గోపికలతో పాటు గోవులను, ప్రకృతిని ప్రేమించాడని, గోలోక బృందావనం చేరుకోవడానికి అన్ని జీవులపట్ల కరుణ కలిగి ఉండాలని సూచించారు. జన్మ మృత్యు జరా వ్యాధుల చక్రంలో జన్మ, మృత్యువు మన చేతిలో లేదని, అయితే జరా వ్యాధులనుండి ఉపశమనం పొందడానికి హరేకృష్ణ మహామంత్రం అనునిత్యం జపించాలని హితబోధ చేశారు. కృష్ణ భక్తి భావంతో మనస్సును లగ్నం చేసి తన్మయత్వంతో నగర సంకీర్తన నిర్వహించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ లో మరింత మంది భక్తులను చేరే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. డిసెంబర్ 1 వ తేదీన శ్రీమద్భగవద్గీత జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ మాసమంతా గీతా మాసంగా జరుపుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క భక్తుడు భగవద్గీత పుస్తకాలను ప్రజలకు అందించాలని సూచించారు. భగవద్గీత పఠనం, శ్రవణం ఎంత ముఖ్యమో వాటిని ప్రాచుర్యం లోకి తీసుకురావడం కూడా అంతే ప్రధానమని సెలవిచ్చారు. నగర సంకీర్తన అంటే భగవన్నామ ప్రచారం చేసే సాధనమని, తద్వారా అందరినీ ఆధ్యాత్మికత వైపు మళ్ళించేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో హరేకృష్ణ మహామంత్రాన్ని జపించిన అనంతరం మహీంద్రా కాలనీలోని ప్రధాన వీధుల్లో కీర్తనలు ఆలపిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. రసరమ్య కీర్తనలతో గోకులేష్ ప్రభుజీ భక్తులను ఉత్సాహ పరిచారు. స్థానిక వ్యాపారి ప్రవీణ్ కుమార్ గాదా ప్రసాద వితరణ చేయగా మహీంద్రా కాలనీలో వాసులు పాల



ప్రసాదాన్ని అందించారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ పల్లె సంకీర్తన వైభవంగా జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా వెళ్లిన భక్త బృందం శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర జరిపారు. గ్రామస్థులతో పాటు పరిసర గ్రామ ప్రజలు, చిన్నారులు ఈ సంకీర్తన కార్యక్రమం లో పాలుపంచుకొన్నారు.

# ఆశీర్వదించి ఓటు వేస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## -: తమ వార్డును అద్దం లాగా చేసి చూపిస్తా-వార్డు మెంబర్ కరిష్మా. ఆసిఫ్



అక్షర విజేత,పుల్కల్ (ప్రతినిధి)
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశీపూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ కి చెందిన కరిష్మా ఆరిఫ్ అనే అమ్మాయి వార్డు మెంబర్ గా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయమని ఆమె కొనియాడారు. అంతేకాకుండా తాము పోటీ చేసిన వార్డులో అనేక రకాల సమస్యలు ఉన్నప్పటికీ గతంలో ఇదే వార్డు నుండి గెలిచినవారు తమ వార్డు పట్ల ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కావున తాము మొదటిసారిగా ప్రజాసేవ చేయాల నే దృక్ప తంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కావున తమ వార్డు సభ్యులు తమకు ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించగలరని ఆమెఅన్నారు. అంతేకాకుండా తాము గెలిచిన వెంటనే తమ వార్డులో నెలకొన్న అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేసి గ్రామంలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. కావున వార్డు సభ్యులు తమ అమూల్యమైన ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్. సులేమాన్. తాహెరా బేగం. ఆరిఫ్. మహమ్మద్. ఆసిఫ్. సోఫీ. హైమద్ తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడిదల రామాలయం ప్రకారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



అక్షర విజేత,గుమ్మడిదల )
గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో గల రామాలయం ఆలయంలో ప్రాకారం నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర గలిగిన రామాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. హానర్ ల్యాబ్ సంస్థ సౌజన్యంతో ఒక కోటి 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో దేవాలయం ప్రాకార పనులు చేపడుతున్నట్లు ఎన్నో ఏళ్ల నుండి శిథిలావస్థకు చేరి నిరాదరణకు గురవుతున్న చారిత్రాత్మక శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములవడం ఎంతో అదృష్టం ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయంలో అనార్ కంపెనీ సహకారంతో దేవాలయానికి ఇప్పటివరకు రెండు కోట్ల వరకు ఖర్చు చేసినట్లు తెలుపుతూ.. మరొక 12, 13 కోట్ల రూపాయలతో అంగరంగ వైభవంగా నిర్మితము కానున్న ఈ దేవాలయం భద్రాచలం దేవాలయ తర్వాత స్థానం పొందగలదని అన్నారు. ఆర్థికంగా, సేవాపరంగా, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న అందరికీ ఈ శ్రీ కళ్యాణ రామచంద్రుని ఆశీర్వాదాలు ఉండగలవని తెలిపిన ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి, అనార్ కంపెనీ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుప్పయ్య స్వామి, రవీందర్ రెడ్డి, %జు%. బాల్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, సద్ది భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్, గోవర్ధన్ రెడ్డి, ఆకుల ఆంజనేయులు, వెంకటరామిరెడ్డి, సిహెచ్ మల్లారెడ్డి, సూర్య నారాయణ, వెంకట్రామిరెడ్డి, ముద్దగల్ల ఎల్లయ్యలతో పాటు ఇతర గ్రామ రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా అంజా గౌడ్



అక్షర విజేత,నారాయణ ఖేడ్
సూర్యాపేటలో 28,29, 30 తేదీలలో జరిగిన తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న అంజా గౌడ్ ని రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంజా గౌడ్ మాట్లాడుతూ నన్ను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ , నాతో పాటు రాష్ట్ర కమిటీకి ధన్యవాదములు తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు స్వాగతం పలికిన జి ఎం అర్



అక్షర విజేత, నారాయణ ఖేడ్
నారాయణఖేడ్ మండలం మైలారం గ్రామంలో మల్లన్న జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి సిద్దిపేట స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను పెద్ద శంకరంపేట్ ప్రాంతంలో ఘన స్వాగతం పలికినజి ఎం అర్ ఫౌండేషన్ చైర్మన్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు గుల్లపు మచ్చేందర్ వారితోపాటు రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,నారాయణఖేడ్ బి అర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,కృష్ణాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్,కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు తుకారం, ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, నర్సింలు,ప్రభాకర్, శ్రీనివాస్, అభి,సాయి కుమార్,సిర్గపూర్ రాజు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మజ్లిస్ పార్టీలో చేరిన యువకులు



అక్షర విజేత, జహీరాబాద్
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో గడి వీధి యువకులు అలీ షా ఖాన్ తన అనుచరులతో కలిసి మజ్లిస్ పార్టీ కార్యాలయం కు చేరుకొని జహీరాబాద్ మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అత్తర్ అహ్మద్ ను కలిశారు అత్తర్ అహ్మద్ అలీ షా ఖాన్ కి ఆయిన అనుచరులకు మజ్లిస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జహీరాబాద్ లో మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అత్తర్ అహ్మద్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు ముస్లింలు, బీసీలు, దళితుల గురించి మాట్లాడేది కేవలం మజ్లిస్ పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంటు సభ్యులు బారిస్టర్ అసద్ ఉద్దీన్ ఓవైసీ అన్నారు ముఖ్యంగా ముస్లింల సమస్యల పై మాట్లాడి పరిష్కారం చేస్తారని తెలిపారు చేరిన యువకులు ఆజమ్ ఖాన్, సిరాజ్, ఖమర్, సత్తార్, ముజమ్మిల్, సలీమ్, ఖదీర్, సైఫ్,షహ్బాజ్,అఫాన్ ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొహియుద్దీన్ గౌరి సంయుక్త కార్యదర్శులు ఆమెర్ బిన్ అబ్దుల్లా, షేక్ ఇలియాజ్ వార్డ్ అధ్యక్షులు షఫీ నాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని, గర్భిణీ ఉద్యోగినిలకు, దివ్యాంగులకు మినహాయింపు ఇవ్వాలి




అక్షర విజేత, సంగారెడ్డి
ప్రస్తుతం జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో అనారోగ్య సమస్యలతో ఉన్న, గర్భిణీతో ఉన్న ఉద్యోగినిలకు,, పాలిచ్చే తల్లులకు, దివ్యాంగులకు ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇవ్వాలి. గతంలో అధికారులకు విన్నవించిన కానీ మళ్లీ అందరికీ ఎన్నికల ఆర్డర్స్ రావడం జరిగింది. జిల్లా అధికారులు ఇలా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మీనహాయింపు ఇవ్వాలని తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి,సుధాకర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అనేది పెన్నుతో కాకుండా స్వస్తిక్ గుర్తుతోనే బ్యాలెట్ పేపర్ పైన ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఓట్ల లెక్కింపులో పోస్టల్ బ్యాలెట్ సపరేట్ గా కాకుండా సాధారణ ఓట్లతోటే లెక్కింపు చేయాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా బాధ్యులు తుక్కప్ప శ్రీపాల్ సంజీవ కుమార్ జనార్ధన్ పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్ ది..

## మాజీ మంత్రి హరీష్ రావు

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.. ఆదివారం పెద్ద శంకరంపేట మండలంలో నీ కాంగ్రెస్ బిజెపికి చెందిన నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.. హరీష్ రావు మాట్లాడుతూ రెండు వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు వేల పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పతకం కింద 2,500 రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని అబద్ధపు హామీ ఇచ్చి అమలు చెయ్యలేక ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని ఆయన విమర్శించారు."పేదింటి ఆడపడుచుల కోసం కేసీఆర్ కళ్యాణలక్ష్మి తీసుకొచ్చి వేలాది కుటుంబాలను ఆదుకున్నారు. కానీ తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోలేకపోవడం కాంగ్రెస్ యొక్క అబద్ధపు రాజకీయాలకు నిదర్శనం" అని హరీశ్ రావు విమర్శించారు.రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 1,000 గురుకుల విద్యాసంస్థలు లక్షలాది బడుగు బలహీన విద్యార్థులకు వరమయ్యాయని, కానీ కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని అన్నారు.లో వోల్టేజ్ కరెంటు సమస్యలు, రైతుబంధు నిలిపివేత, కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించిన హరీశ్ రావు, గత ప్రభుత్వం లో "రైతుల పాలిట బంధువుగా కేసీఆర్ 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించారు. నేడు కాంగ్రెస్ పాలన రైతులను నట్టేట ముంచింది" అన్నారు. కేసీఆర్ కిట్లను కూడా నిలిపివేసి ప్రజల ఆరోగ్య సదుపాయాలను దెబ్బతీశారని ఆరోపించారు.స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పే తీర్పు ఇవ్వాలని ఆయన హరీశ్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మఠం భిక్షపతి, గడిల శ్రీకాంత్ గౌడ్,మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, భవాని,నరసింహ చారి,సురేష్ గౌడ్, భూత్కూరి సుభాష్, మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# నిత్య శ్రీ టైల్స్ షోరూం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

అక్షర విజేత, జహీరాబాద్
పట్టణంలోని అల్గోల్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన నిత్య శ్రీ టైల్స్ షోరూం ను ప్రారంభించి, ప్రొప్రైటర్ పెంటరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,కాంట్రాక్టర్ రాజు పటేల్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్ పాటిల్ , తదితరులు పాల్గొన్నారు.....





# హైకమండ్ స్పందించి తనకు న్యాయం చేయాలి

అక్షర విజేత,సదాశివ పెట్)
అనంతసాగర్ టిఆర్ఎస్ పార్టీలో తనను అవమానించేలా వ్యవహరిస్తున్నారని పార్టీ కోసం తాను గత ఎంపిటిసి ఎన్నికల్లో సొంత డబ్బులు ఖర్చుపెట్టి పోటీ చేసిన ప్రస్తుత ఎన్నికల్లో తనకు తీరని అన్యాయం చేశారని అనంతసాగర్ బిఆర్ఎస్ నాయకుడు సి హెచ్ రాజు అన్నారు. ఆదివారం అనంతసాగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిహెచ్. రాజు మాట్లాడుతూ గత ఎంపిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తనకు బీఫారం అందజేసి పోటీ చేయాలని చెబితే తన సొంత డబ్బులను ఖర్చుపెట్టి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందానని ప్రస్తుతం దళితులకు అవకాశం వచ్చిన తనకు బిఆర్ఎస్ అనంత సాగర్ గ్రామ నాయకులు బలపరచకపోవడం బాధగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తులను బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ అభ్యర్థిగా ఎలా బరిలోకి దింపుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ హైకమండ్ స్పందించి తనకు న్యాయం చేయాలని రాజు కోరారు.



అక్షర విజేత



# పటాన్చెరులో ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి కోకో క్రీడలు..

## విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే జిఎంఆర్ -రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు






అక్షర విజేత, పటాన్ చేరు)
సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 44వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర బాలికల కోకో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి.ముగింపు వేడుకలకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు నిలవబోతోందని తెలిపారు. అనంతరం అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్



జట్టు మూడో స్థానంలో నిలిచాయి.అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో మహబూబ్నగర్ రెండవ స్థానంలో, నల్లగొండ మూడవ స్థానంలో నిలిచాయి.క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు.

# గ్రామ సర్పంచిగా విద్యావంతులను, నిజాయితీపరులను ఎన్నుకోవాలి.

అక్షర విజేత,హనుమకొండ
: దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని అలాంటి పల్లెల్లో పాలకులు నిజాయితీపరులు, విద్యావంతులు ఉండాలని, స్వార్థపరులకు అధికారం ఇస్తే ఐదు సంవత్సరాలు మన గ్రామాన్ని మనం వెనుకకు నెట్టేసుకున్నట్లేనని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. గ్రామపంచాయతీల ఎన్నికలు జరుగుతున్న వేళ హనుమకొండ పట్టణంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండి సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రేటర్ అధ్యక్షులు కోమాండ్ల శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తులను, ప్రజా సమస్యలను అధికారులకు విన్నవించే విధంగా నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులను సర్పంచ్లుగా ఎన్నుకోవాలని, డబ్బు, ప్రలోభాలకు లొంగకూడదని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విజన్ ఉన్న వ్యక్తులను ఎన్నుకుంటే పోటీపడి అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. కావున గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విద్యావంతులను, నిస్వార్థపరులను, గ్రామ అభివృద్ధికి విజన్ కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ సిహెచ్ భాస్కర్, హన్మకొండ మండల అధ్యక్షులు చల్లగురుగుల కుమారస్వామి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న గుఱ్ఱపు మచ్చేందర్

అక్షర విజేత, నారాయణ ఖేడ్
నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని నూతనంగా నిర్మిస్తున్న రామ మందిరం పరిశీలించిన జి ఎం అర్ ఫౌండేషన్ చైర్మన్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ వారితోపాటు కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు తుకారం, కుసంగి లక్ష్మయ్య,అంజయ్య సాగర్,జ్ఞానేశ్వర్,హనుమంతు, అనిల్ సాగర్,భూమయ్య,పండరి, నర్సింలు,ప్రతాప్ రెడ్డి,తుకారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్ పీటర్

అక్షర విజేత,జహీరాబాద్ /న్యాల్కల్)
శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సమక్షంలో బి అర్ ఎస్ పార్టీలో చేరిన న్యాల్కల్ మండలం మెటల్ కుంట గ్రామ మాజీ సర్పంచ్ పీటర్ మరియు 60 మంది అనుచరులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు,ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ ,మండల సీనియర్ నాయకులు పాండు రంగా రెడ్డి ,రాజేందర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....



# క్రీడలతో మానసిక ఉల్లాసం

## ఎంఇఓ సూర్యనారాయణమూర్తి

అక్షర విజేత, నెల్లిమర్ల:
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి అన్నారు. గాంధీరామ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల థామస్ పేట ఫుట్ బాల్ మైదానంలో ఆదివారం నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన ఉపాధ్యాయుల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. నెల్లిమర్ల మండల ఉపాధ్యాయుల జట్టుకు పిన్నింటి వాసు కెప్టెన్ గా వ్యవహరించారు. గుర్ల మండల జట్టుకు హరి మోహన్ కెప్టెన్ గా వ్యవహరించగా ఈ పోటీలలో నెల్లిమర్ల జట్టు విజయం సాధించింది. నెల్లిమర్ల జట్టు క్రీడాకారుడు ఎన్. కిరణ్ ఉత్తమ బ్యాట్స్ మెన్ గా ఎంపికయ్యారు. గుర్ల మండల జట్టు నుంచి హరి మోహన్ బెస్ట్ బౌలర్ గా ఎంపికయ్యారు. అలాగే నెల్లిమర్ల మండల క్రీడాకారుడు పిన్నింటి వాసు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించారు.
ఇరు జట్ల క్రీడాకారులకు వ్యక్తిగత మెడల్స్ తో పాటు ట్రోఫీ అందించారు. ఎంఇఓ సూర్యనారాయణమూర్తి




ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తే వారిలో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించిన సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావు మాస్టారుని అభినందించారు. గుర్ల మండల విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసరావు, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సిహెచ్. ఆనందమూర్తి క్రీడాకారులను ప్రోత్సహించి అభినందించారు. జిల్లా స్థాయిలో జరగనున్న క్రికెట్ ఎంపికలో నెల్లిమర్ల, గుర్ల మండలాల నుండి ఎక్కువ మంది ఎంపికావాలని ఆకాంక్షించారు.
ఈ మ్యాచ్ కి రిఫరీలు గా ఆరిపాక బాబువిశ్వేశ్వరరావు, హరి శ్రీను,స్కోరర్ గా కడలి సత్యసాయి గణేష్ మాస్టారు వ్యవహరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతి వాడ త్రినాథ్ పాల్గొన్నారు.

# నామినేషన్ లు ప్రారంభం



అక్షర విజేత,అందోల్
నామినేషన్ల జాతర ఆదివారం ఆందోల్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామ రైతు వేదికల వద్ద గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆదివారం నామినేషన్ ప్రక్రియ మొదలు కావడంతో సర్పంచ్ స్థానాలకు 19 నామినేషన్లు వార్డ్ సభ్యులకు 45 స్థానాలు నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధికారి పంచాయతీ అధికారులు తెలిపారు.

# మహాకవి గురజాడ అప్పారావు గారి జీవితం భావితరాలకు ఆదర్శం

## - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

అక్షర విజేత,- విజయనగరం:
మహాకవి గురజాడ అప్పారావు గారి 110 వర్ధంతి పురస్కరించుకొని గురజాడ సాహితీ చైతన్యోత్సవం పేరిట స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నవంబర్ 30న నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ గురజాడ అప్పారావు చిత్రపటం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞుడనని, మహాకవి గురజాడ జీవితం అందరికీ ఆదర్శమని, తాను ఆయన రచించిన అనేక నాటకాలు, పుస్తకాలు చదివానన్నారు. ఎన్నో ఏళ్ళ క్రితమే సమాజంలో వుండే కొన్ని అసంబద్ధ సాంప్రదాయాలు మరియు మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలు, కుల వ్యవస్థపై పోరాడిన మహనీయుడు గురజాడ అని పేర్కొన్నారు. మహాకవి గురజాడ అప్పారావు గారు రచించిన కన్యాశుల్కం సామాజిక వ్యంగ్య నాటకం ఇప్పటికి, ఎప్పటికి ప్రజల మనస్సులో గుర్తుండిపోతుందన్నారు. ఆయన రచనలు, ఆలోచనలు, సంస్కరణలు ఇప్పటికీ తెలుగువారిని ప్రభావితం చేస్తూనే ఉన్నాయన్నారు. గత 25 సంవత్సరాలుగా ఇదే తేదీన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించే గురజాడ సాహితి చైతన్యోత్సవంలో గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రదానం చేయడం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు.
గురజాడ విశిష్ట పురస్కారంతో పాటు జాతీయ స్థాయిలో నిర్వహించిన కవితల పోటీలో ఎంపిక చేయబడిన 5 మందికి గురజాడ ఉత్తమ కవితా పురస్కారం తో సత్కరించడం, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచినా విద్యార్థులకు జిల్లా ఎస్పీ గారు బహుమతి ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జస్టిస్ మానవేంద్ర నాథ్ రాయ్ , జిల్లా జడ్జి శ్రీమతి ఎం.బబిత , విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ రాం సుందర్ రెడ్డి, గురజాడ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు సభ్యులు పాల్గొన్నారు.



# నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొత్తగడి సంధ్య రాణి మల్లికార్జున్ గౌడ్



అక్షర విజేత, పుల్కల్ (ప్రతినిధి)
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొత్తగడి సంధ్య రాణి మల్లికార్జున్ గౌడ్ ఆదివారం శివంపేట్ గ్రామ%శీ%లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది ఇందులో భాగంగా చెట్కూరు మండల్ అధ్యక్షుడు నత్తి దశరథ్,కాశిరాములు, సంగు శేఖర్,భూంరెడ్డి, మాధవ్ రెడ్డి, కుమ్మరి మల్లేష్,నాగ మల్లేష్,కోడూరి రామస్వామి,చాకలి అశోక్, మహేందర్ గౌడ్, కుమ్మరి ప్రవీణ్, కుమ్మరి శ్రీశైలం, నర్సింహా రెడ్డి, నర్సింహా గౌడ్,కలీల్ నత్తి సందీప్, సంగు భారత్, చాపల శ్రీకాంత్, అజయ్,శివరాజ్, బాలరాజ్ గౌడ్, మిరియాల అనిల్ కుమార్, చాకలి కన్నీ, గౌండ్ల అశోక్, డాకూరి మల్లేష్, జె శివకుమార్, కమ్మరి నవదీ వడ్డే ఆంజనేయులు, మిరియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.....

# గన్ పట్టి గేమ్ మొదలుపెట్టిన దుల్కర్!

సినీ ఇండస్ట్రీలో గెలుపు ఓటములు సహజం. ఒక శుక్రవారం బ్లాక్ బస్టర్ కొట్టిన హీరో, మరో శుక్రవారం డిజాస్టర్ చూడొచ్చు. కానీ అసలైన స్టార్ లక్షణం ఎక్కడ బయటపడుతుందంటే.. పడినప్పుడు ఎంత వేగంగా లేచాడు అనే దగ్గరే. రీసెంట్ గా ఒక భారీ పరాజయాన్ని చూసిన మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, మన తెలుగు ప్రేక్షకులకు ఎంతో ఇష్టమైన నటుడు ఇప్పుడు అదే చేసి చూపించాడు. పెద్దగా గ్యాప్ తీసుకోకుండా, బాక్సాఫీస్ కు ఒక సాలిడ్ వార్నింగ్ ఇచ్చాడు.
సాధారణంగా ఒక సినిమా మీద భారీ అంచనాలు పెట్టుకుని, అది తేడా కొడితే హీరోలు కాస్త గ్యాప్ తీసుకుంటారు. ఏ కథ ఎంచుకోవాలో తెలియక కన్ఫ్యూజన్ లో ఉంటారు. కానీ ఈ హీరో మాత్రం ఆ మూడ్ లో అస్సలు లేదు. ఆ ఫ్లాప్ తాలూకు జ్ఞాపకాలను చెరిపేసేలా, సడెన్ గా సోషల్ మీడియాలో ఒక పోస్టర్ వదిలి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ పోస్టర్ చూస్తుంటేనే అర్థమవుతోంది, ఈసారి లెక్క పక్కాగా ఉండబోతోందని. దుల్కర్ సల్మాన్ నటిస్తున్న లేటెస్ట్ సినిమా "ఐ యామ్ గేమ్" ఫస్ట్ లుక్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇందులో దుల్కర్ లుక్ చూసి ఫ్యాన్స్ కు పూనకాలు వస్తున్నాయి. ఒక ఎర్రటి సోఫాలో, స్టైలిష్ సూట్ వేసుకుని, చేతిలో గన్ పట్టుకుని కూర్చున్న తీరు మాస్ గా ఉంది. చేతికి ఉన్న రక్తం మరకలు, చుట్టూ ఉన్న వాతావరణం చూస్తుంటే ఇదొక హై క్రైమ్ డ్రామా అని స్పష్టంగా తెలుస్తోంది. నిజానికి దుల్కర్ ఎంతో ఇష్టంగా తీసిన 'కాంత' సినిమా ఫలితం ఆయన్ను తీవ్రంగా నిరాశపరిచింది. 1950ల నాటి క్లాసిక్ డ్రామాగా వచ్చిన ఆ చిత్రం బాక్సాఫీస్




వద్ద నిలబడలేకపోయింది. క్లాస్ ప్రయత్నం బెడిసికొట్టడంతో, ఇప్పుడు దుల్కర్ గేర్ మార్చి ఫుల్ మాస్ మోడ్ లోకి వచ్చేశాడు. పాత గాయానికి మందు.. ఈ కొత్త గన్ అని చెప్పకనే చెప్పాడు. ఈ పోస్టర్ ను షేర్ చేస్తూ దుల్కర్ ఇచ్చిన చిన్న క్యాప్షన్ ఇప్పుడు ఫ్యాన్స్ లో జోష్ నింపుతోంది. సినిమా కథేంటి, డైరెక్టర్ ఎవరు అనే వివరాల కంటే.. దుల్కర్ చూపించిన ఆ ఆటిట్యూడ్ ఇప్పుడు వైరల్ అవుతోంది. సైలెంట్ గా ఉండటం తనవల్ల కాదని, గేమ్ ఆడటం ఇప్పుడే మొదలైందని ఈ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చాడు. ఏదేమైనా దుల్కర్ సల్మాన్ అంటేనే వెర్సటైల్ యాక్టర్. 'కాంత' మిగిల్చిన చేదు అనుభవం నుంచి ఇంత త్వరగా బయటపడి, ఇలాంటి రగ్గడ్ లుక్ తో రావడం నిజంగా గ్రేట్. ఈ 'గేమ్' కచ్చితంగా దుల్కర్ కు ఒక సాలిడ్ కంబ్యాక్ ఇస్తుందని, బాక్సాఫీస్ దగ్గర మళ్ళీ ఆయన జెండా ఎగురుతుందని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు.

# నిజ జీవిత పాత్రలో తమన్నా



నిజ జీవిత పాత్రల్లో నటించాలంటే చాలా సవాళ్లను ఎదుర్కోవాలి. నిజ కథలు, నిజ జీవిత పాత్రలకు ప్రత్యేకించి అభిమానులు ఉంటారు. వారిని సంతృప్తి పరిచేలా తారలు నటించి మెప్పించాల్సి ఉంటుంది. దానికోసం చాలా కసరత్తు చేయాలి. అయితే ఇప్పుడు నిజ జీవిత పాత్రలో నటించేందుకు సిద్ధమవుతున్న తమన్నా తాను ఎలాంటి సవాల్ కి అయినా సిద్ధమేనని పేర్కొంది. గల్లీబోయ్ ఫేం సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు అభిజీత్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ సినీ నటుడు వి శాంతారామ్ జీవతకథతో ఇది తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి %-%చిత్రపతి వి శాంతారామ్%-% అని పేరు పెట్టారు. ఇందులో ప్రతి ఫ్రేమ్ లో తమన్నా తనను తాను నిరూపించుకోవడానికి ఆస్కారం ఉంది. సిద్ధాంత్-తమన్నా ఇద్దరూ నిజ జీవిత పాత్రలలో కనిపిస్తారు. తమన్నా పాత్ర కథనాన్ని నడిపించే కీలకమైన పాత్ర. ఇది నిజంగా సవాలుతో కూడుకున్న పాత్ర. ప్రేక్షకులు ఆమెను కొత్త కోణంలో చూడగలుగుతారు కాబట్టి తమన్నా కూడా ఉత్సాహంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ చిత్రం మరాఠా, హిందీలోను రూపొందనుంది. అభిజీత్ గతంలో డాక్టర్ కాశీనాథ్ ఘనేకర్ (2018) అనే బయోపిక్ ని రూపొందించారు. చిరస్మరణీయమైన మరాఠీ చిత్రం నటసామ్రాట్% (2016)కి అతడు దర్శకుడు. టేబుల్ నెం 21 (2013), వజీర్ (2016), బ్రీత్ (2018) వంటి హిందీ సినిమాలకు అతడు రచయితగా పని చేసారు.
శాంతారామ్ సేవలు అనన్య సామాన్యం: భారతీయ చిత్ర పరిశ్రమకు వి. శాంతారామ్ అందించిన సేవలు అపారమైనవి. ఈ చిత్రంతో యువతరం దాని గురించి నేర్చుకుంటుందని దర్శకనిర్మాతలు భావిస్తున్నారు. కొల్హాపూర్‌లో కడు పేదరికంలో జన్మించిన ఈ వ్యక్తి, పూణేలోని బాబూరావు పెయింటర్ వద్ద పని చేస్తూ, ఫిలింమేకింగ్ లో మెళకువలు నేర్చుకున్నాడు. అటుపై జనక్ జనక్ జనక్ పాల్ బాజ్ (1955), దో ఆంఖేన్ బరా హాత్ (1957) వంటి చిత్రాలతో హిందీ చిత్ర పరిశ్రమలో మరపురాని ముద్రను వేసాడు. ఈ చిత్రం ప్రేక్షకులకు ఆయన ఒక ట్రెండ్‌సెట్టర్ ఎలా అయ్యాడో చెబుతుంది. ఈ బయోపిక్ జ్ఞానోదయం కలగజేయడంలోనే కాదు.. ఎంతో వినోదాత్మకంగా, నాటకీయంగాను ఉంటుందని చెబుతున్నారు

# 2026లో లేడీ సూపర్ స్టార్ లైనప్ ఇలా!



లేడీ సూపర్ స్టార్ నయనతార 2025 లో టెస్ట్ అనే ఒకే ఒక్క చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. గత ఏడాది కూడా బియోండ్ ది ఫెయిరీ టేల్ %-%అనే చిత్రంతోనే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇలా రెండేళ్ల కాలంలో కేవలం రెండు సినిమాలతోనే థియేటర్లోకి వచ్చింది. దీంతో వెండి తెరపై నయన్ కనిపించి చాలా గ్యాప్ వచ్చినట్లు అభిమానులు భావిస్తున్నారు. కానీ కొత్త ఏడాదిలో మాత్రం 2024-25 లెక్కలన్నింటిని సరిచేయబోతుంది. అమ్మడు 2026లో వరుస సినిమాలతో అలరించడం ఖాయం. మనాన్ ఘాటీ సిన్స్ 1960 షూటింగ్ ఇప్పటికే పూర్తి చేసింది.

ఆన్ సెట్స్ లో బిజీ బిజీగా:

ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. వచ్చే ఏడాది ఆరంభంలోనే ఆసినిమా రిలీజ్ కానుంది. అలాగే తమిళ్, మలయాళంలో తెరకెక్కిన డియర్ స్టూడెంట్స్ అనే చిత్రం కూడా విడుదలవుతుంది. ఆసినిమా కూడా చిత్రీకరణ ముగించుకుని నిర్మాణానంతర పనుల్లో ఉంది. జనవరిలో సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతున్న %-%మన శంకర వరప్రసాద్ గారు%-% చిత్రంతోనూ అలరించనుంది. ఇందులో అమ్మడు మెగాస్టార్ చిరంజీవికి జోడీగా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే %-%టాక్సిక్%-% అనే పాన్ ఇండియా చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. యశ్ హీరోగా నటిస్తోన్న చిత్రమిది.

నయన్ నామ సంవత్సరం

సమ్మర్ కానుకగా చిత్రం రిలీజ్ కానుంది. పేట్రియేట్ అనే మలయాళం చిత్రంలోనూ నటిస్తోంది. అలాగే తమిళ్ లో %-%మూకుత్తి అమ్మన్ 2 హాయ్-రఖియే అనే మరో మూడు చిత్రాల్లోనూ నటిస్తోంది. ఈ మూడు షూటింగ్ దశలో ఉన్నాయి. వీటిలో రెండు చిత్రాలు 2026 మిడ్ లో, మరో సినిమా ఏడాది ముగింపులో రిలీజ్ కానున్నాయి. తాజాగా నటసింహ బాలకృష్ణ 111వ చిత్రంలోనూ హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. బాలయ్య తో కలిసి నాల్గవ సారి నటిస్తోంది. మొత్తంగా 2026 లో అమ్మడు తొమ్మిది రిలీజ్ లతో ప్రేక్షకుల్ని అలరించడం ఖాయం. చాలా కాలం త ర్వాత నయన్ ఒకే సారి ఇన్ని సినిమాలతో రావడం ఇదే.

2026 లో ఫుల్ జోష్ తో:

సక్సస్ తో నిలదొక్కుకున్న సమయంలో ఒకే ఏడాది ఆరేడు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలో ఉండేది. కాల క్రమంలో అమ్మడు సినిమాల సంఖ్య తగ్గించింది. దీంతో రిలీజ్ లు తగ్గాయి. లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో నటించాలి అన్న ఆసక్తి కారణంగా చాలా సమయాన్ని వృద్ధా చేసింది. కొన్ని కథలు నచ్చినా సరైన దర్శకులు సెట్ కాకపో వడం..మరికొన్ని నచ్చక పోవడంతో పట్టాలెక్కడంలో జాప్యం చోటు చేసుకుంది. కొత్త ఏడాదిలో మాత్రం వరుస రిలజ్ లతో అభిమానుల్లో మళ్లీ జోష్ నింపనుంది

# ఈ సంక్రాంతికి డబుల్ బొనాంజా..

## చిరు సినిమాపై అనిల్ రావిపూడి ధీమా



మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సంక్రాంతికి డబుల్ బొనాంజా ఉంటుందని, చిరంజీవిని ప్రేక్షకులు ఎప్పటి నుంచో చూడాలనుకుంటున్న పాత్రలో చూస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "చిరంజీవి గారు పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటించి దాదాపు 20 ఏళ్లు దాటింది. ఇది ఆయనకు ఎంతో నచ్చిన జానర్. గతంలో ఇలాంటి కథలతో ఆయన ఎన్ని బ్లాక్‌బస్టర్లు సాధించారో మనందరికీ తెలుసు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ అదే జానర్‌తో వస్తున్నారు. ఈ సినిమాతో చిరంజీవి గారు అందరినీ సర్‌ప్రైజ్ చేయడం ఖాయం" అని తెలిపారు. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్ల' పాటకు అద్భుతమైన స్పందన వచ్చిందని, త్వరలోనే మరో పాటను విడుదల చేస్తామని చెప్పారు. షూటింగ్ పూర్తి కాగానే ప్రచార కార్యక్రమాలను ప్రారంభిస్తామని అనిల్ రావిపూడి వివరించారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ నటుడు వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనుండటం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

# సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసం

దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ముందు టీమ్‌ఇండియా యువ ఆటగాడు అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌ను ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్ వేదికగా బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం 32 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, టీ20 ఫార్మాట్‌లో తనదైన ముద్ర వేశాడు. ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన అభిషేక్... 52 బంతుల్లో 16 సిక్సర్లు, 8 ఫోర్ల సాయంతో 148 పరుగులు చేసి ఔరా అనిపించాడు.
టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ జట్టుకు అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, తన మెంటార్ యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌పై యువరాజ్ సరిగ్గా 12 బంతుల్లోనే అర్ధ శతకం సాధించిన విషయం తెలిసిందే. మరో ఓపెనర్ ప్రభుసిమ్రన్ సింగ్ (35 బంతుల్లో 70) కూడా రాణించడంతో, వీరిద్దరూ తొలి వికెట్‌కు 205 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. అభిషేక్ విధ్వంసానికి తోడు రమణ్‌దీప్ సింగ్ (15 బంతుల్లో 39), సన్వీర్ సింగ్ (8 బంతుల్లో 22) చివరిలో మెరుపులు మెరిపించడంతో పంజాబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 310 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇది




సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు కాగా, ఓవరాల్‌గా టీ20 క్రికెట్‌లో నాలుగో అత్యధిక స్కోరు. బెంగాల్ బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా, మహ్మద్ షమీ, ప్రదీప్త, సాక్షిమ్ తలో వికెట్ పడగొట్టారు